01ATP21_01ATP21.qxd 21-11-2022 PM 11:51 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

మంగళవారం 22 నవంబర్ 2022 పేజీలు : 04


# లంచం తీసుకున్న డిప్యూటీ సర్వేయర్‌కు 2 సంవత్సరాలు జైలు శిక్ష రూ.45వేలు జరిమానా

**అనంతపురం, నవంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో**
సర్వే రిపోర్టు అండ్ స్కెచ్ తయారీల కోసం రూ.10వేలు లంచం తీసుకున్న నల్లమాడ డిప్యూటీ సర్వేయర్‌కు 2 సంవత్సరాల జైలు శిక్ష రూ.45వేలు జరిమానా విధించారు. ఈ మేరకు కర్నూలు ఏసిబి ప్రత్యేక కోర్టు తీర్పు వెల్లడించింది.. వివరాలు మేరకు.. శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండలం గోపేపల్లికి చెందిన రైతు ఎం.రామచంద్రప్ప సర్వే రిపోర్టు, స్కెచ్ కోసం అప్పటి డిప్యూటీ సర్వేయర్ గొర్ల వెంకటేశ్వర్లను సంప్రదించారు. అయితే ఆయన డబ్బు డిమాండ్ చేయడంతో 4/08/2015 న లంచం 10వేలు ఇస్తుండగా అనంతపురం ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీనిపై అనంతపురం ఏసిబి అధికారులు సిఆర్ నెం.05/ఆర్‌సిటి-ఎటిపి/2015 కేసు నమోదు చేశారు. అనంతరం ఏసిబి అధికారులు చార్జ్ షీట్ ఫైల్ చేసి కర్నూలు ఎసిబి ప్రత్యేక కోర్టుకు దాఖలు చేశారు. విచారణ పూర్తి చేసి నేరం రుజువు అయినందున డిప్యూటీ సర్వేయర్ గొర్ల వెంకటేశ్వర్లును దోషిగా నిర్ధారించి అతనికి 2 సంవత్సరాల జైలు శిక్ష, రూ.45వేలు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. ప్రస్తుతం గొర్ల వెంకటేశ్వర్లు శ్రీసత్యసాయి జిల్లా, బత్తలపల్లి మండలం డిప్యూటీ సర్వేయర్‌గా పనిచేస్తున్నారు.

# ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి చంద్రబాబునాయుడుని విమర్శించే అర్హత లేదు

**- త్వరలో వైఎస్ఆర్‌సిపికి ప్రజలే బుద్ధిచెబుతారు - జగన్‌రెడ్డి చేతిలో ఎమ్మెల్యే కీలు బొమ్మ - ఇదేం ఖర్మ..**


పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, నవంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో**
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యాలీ గ్రీన్ గార్మెంట్‌ను దగ్ధం చేయడం చాలా దారుణమని ట్విట్ చేయడంపై స్థానిక ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేసే అర్హత వైసీపీ ఎమ్మెల్యేకు లేదని పెరుమాళ్ల జీవానందరెడ్డి అన్నారు. జగన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలపై వైసీపీ ఎమ్మెల్యేలు ఎందుకు స్పందించరు అన్నారు. గత 10 సంవత్సరాల నుంచి పిజెఆర్ ట్రస్టు సేవలను అడుగడుగున అడ్డంకులు సృష్టించినది వైసీపీనాయకులు కాదా అని సూటి ప్రశ్న వేశారు. వైటి.చెరువులో మెడికల్‌క్యాంపును అడ్డగించిన కైలాసరతలపై రాళ్లు వేసి కొట్టినది లక్షల విలువ గల బెలూన్స్ ధ్వంసం చేసింది గుత్తిలో తాగునీటి సరఫరా చేస్తుంటే వైసీపీ కౌన్సిలర్లు అడ్డగించి తాగునీటి సరఫరా చేసే ట్రాక్టర్‌ను పోలీసు స్టేషన్‌లో పెట్టినది గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని అడ్డగించింది వైసీపీ నాయకులు కార్యకర్తలు కాదా అని అడుగడుగునా అడ్డగించినది ఆధారాలు ఉన్నాయన్నారు. గార్మెంట్ ఇండస్ట్రీ కడుతుంటే కమిషన్లు ఎమ్మెల్యే అనుచరుడు వచ్చి కమిషన్ కావాలనడం నిజం కాదా అన్నారు. మరిన్ని చేసినా వారు కుట్టు శిక్షణ కేంద్రానికి నిప్పు అంటించారు అనడంలో తప్పేముంది అన్నారు. చంద్రబాబునాయుడు ట్వీట్ చేసిన తర్వాతే పోలీసు వారు కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా షార్ట్ సరూ క్యుట్ అన్నారన్నారు. చంద్రబాబునాయుడు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ఇలాంటి పనులకు పాల్పడుతున్నారన్నారు. త్వరలో డీజీపీని కలిసి కుట్టు శిక్షణ కేంద్రం ఎలా నిప్పటించారో విచారణ చేయాలని కోరుతామన్నారు. రాష్ట్ర ప్రజలు ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి అనే విధంగా పరిపాలన ఉందన్నారు. రైతు ఆరుకాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు ఇదేఖర్మ..

- ఎరువులు, క్రిమిసంహారక మందులు సకాలంలో అందవు " ఇదేం ఖర్మ"
- సాగునీరు, తాగునీటికి కటకట "ఇదేం ఖర్మ"
- బహుళార్థసాధక ప్రజాఎక్టులు పడకేయించావు " ఇదేం ఖర్మ"
- రైతుకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా లేదు " ఇదేం ఖర్మ"
- మద్యపాన నిషేధం లేదు " ఇదేం ఖర్మ"
- నిరుద్యోగ భృతి లేదు " ఇదేం ఖర్మ"
- ఉద్యోగ,ఉపాధి అవకాశాలులేవు "ఇదేం ఖర్మ"
- సిపిఎస్ రద్దు లేదు " ఇదేం ఖర్మ"
- రహదారులు గుంతలు మయం "ఇదేం ఖర్మ"
- చెత్త మీద పన్ను " ఇదేం ఖర్మ"
- పెట్రోల్ ధర భారీగా పెంపు " ఇదేం ఖర్మ"
- డీజిల్ ధర భారీగా పెంపు " ఇదేం ఖర్మ"
- విద్యుత్ చార్జీలు భారీగా పెంపు "ఇదేం ఖర్మ"
- రిజిస్ట్రేషన్‌ధరలు భారీగాపెంపు "ఇదేం ఖర్మ"
- ఇంటికిపన్ను,మరుగుదొడ్లకుపన్ను "ఇదేం ఖర్మ"
- నిత్యావసర ధరలు భారీ పెంపు "ఇదేం ఖర్మ"
- ప్రత్యేక హోదా లేదు " ఇదేం ఖర్మ"
- బాబాయి హంతకుడిని కనిపెట్ట లేదు "ఇదేం ఖర్మ"
- కోడికత్తి శీనని శిక్షించ లేదు " ఇదేం ఖర్మ"
- చెల్లిని.. తల్లిని తరిమేశావ్ " ఇదేం ఖర్మ"
- మద్యంధరలు భారీగాపెంచేశావ్ "ఇదేం ఖర్మ"
- అభివృద్ధి ఊసేలేదు " ఇదేం ఖర్మ"
- బస్ చార్జీలు భారీగా పెంచేశావ్ "ఇదేం ఖర్మ"
- అభయహస్తం డబ్బులు మింగేశావ్ "ఇదేం ఖర్మ"
- పంచాయితీడబ్బులు మింగేశావ్ "ఇదేం ఖర్మ"
- ఔషధ ధరలు పెంచేశావ్ " ఇదేం ఖర్మ"
- రేషన్ కార్డులు తొలగించావ్ " ఇదేం ఖర్మ"
- మంజూరీకాబడిన పింఛన్లురద్దు "ఇదేం ఖర్మ"
- ఫీస్‌రీయెంబర్స్‌మెంట్ ఆపేశావ్ "ఇదేం ఖర్మ"
- విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు ఎగ్గొట్టావ్ " ఇదేం ఖర్మ"
- బిసి, ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు సైతం మింగేశావ్ " ఇదేం ఖర్మ"
- వైజాక్ స్టీల్‌ప్లాంట్ అమ్మేశావ్ " ఇదేం ఖర్మ"
- కడప ఉక్కు లేదు.. " ఇదేం ఖర్మ"
- కొత్తగా ఒక్క కంపెనీ తేలేదు " ఇదేం ఖర్మ"
- ఉన్నకంపెనీలు పారిపోయాయి.."ఇదేం ఖర్మ"
- ప్రజలనుభయపెట్టడం బెదిరించడం"ఇదేం ఖర్మ"
- ఏపిని అప్పులఊబిలోకి నెట్టేశావ్ "ఇదేం ఖర్మ"
- నిత్యం అప్పు.. అప్పు.. " ఇదేం ఖర్మ"
- అప్పు చేయందే రజు గడవదు " ఇదేం ఖర్మ"
- ఎన్నికలకుముందు ఇచ్చినహామీలను తుంగలో తొక్కి రివర్స్‌లో పాలిస్తున్నావ్ "ఇదేం ఖర్మ"
- నిత్యం ప్రత్యర్థులపై కక్ష సాధింపు, అక్రమ కేసులు " ఇదేం ఖర్మ"
- ధ్వంసరచనేతప్ప..సంక్షేమంలేదు"ఇదేం ఖర్మ"
- మూడు రాజధానులు పేరిట ముప్పతిప్పులు " ఇదేం ఖర్మ"
- ప్రజాస్వామ్య యుతంగా చేసిన ఉద్యమాలపై బూటు కాళ్లతో అణచివేత " ఇదేం ఖర్మ"

సమస్తం ఖర్మ..ఖర్మ.. ఈ నా రాష్ట్రంలో..

# కోరికలు అదుపులో ఉంటే మానవుని జన్మ సాఫల్యం

**-సత్యసాయి సేవ సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిష్ పాండే -భక్తుల్ని అలరించిన సంగీత కచేరీ**




సత్యసాయి బాబా జయంతి వేడుకల దృశ్యమాలిక

**పుట్టపర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త**
కోరికలు అదుపులో ఉంటే మానవ జన్మ సార్థకమౌతుందని శ్రీసత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిష్ పాండే అన్నారు. సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అశాశ్వతమైన కోరికలతో మానవుడు సతమతమౌతున్నారన్నారు. నిస్వార్థమైన సేవా భావాన్ని అలవర్చుకున్నప్పుడే మానవుని జన్మకు సార్థకత చేకూరుతుందన్నారు. సాటి మనిషికి సేవ చేసినపుడు పొందే తృప్తి సంపదలో దొరకదన్నారు.

సంపదకు మించిన తృప్తి సేవా భావంలో ఉంటుందన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మానవాళికి చాటిచెప్పి అనుసరించి చూపిన సేవా భావనే నేటి తరానికి ఆదర్శమన్నారు. స్వార్థం అన్నది కొంత మాని సేవ అన్నది పెంచుకోమన్న బాబా సూక్తిని ప్రతి సాయి భక్తుడు అనుసరించాలన్నారు. అలరించిన సంగీత కచేరి ప్రముఖ సంగీత విధ్వాంసులు రోను మంజూదర్ బృందం కచేరి భక్తుల్ని అలరించింది. సోమవారం సాయంత్రం సత్యసాయి సన్నిధి ప్రశాంతి నిలయంలో దేశ విదేశీ సాయి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# గడపగడపలోనూ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి ఘన స్వాగతం

**- ఎమ్మెల్యేను కుటుంబ సభ్యుడిలా పలకరించిన మహిళలు**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి

**అనంతపురం, నవంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో**
గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశారు. ఏ ప్రభుత్వంలోనైనా మూడేళ్లలో ఒక్కో కుటుంబానికి లక్ష, రెండు, మూడు లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో పడ్డాయా..? పేదల గుండె చప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితన తర్వాత వివిధ పథకాల ద్వారా నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమఅవుతున్నాయి. మూడేళ్లలో 1.80 వేల కోట్ల రూపాయలు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. మరో రెండేళ్లలో 1.20 వేల కోట్లను జమా చేయనున్నారు. ఇంతటి మేలు చేసిన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడైనా చూశారా తల్లి, అలాంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మీ ఆశీర్వాదం కావాలి. తల్లి అంటూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాప్తాడు మండలం గాండ్లపర్తి సచివాలయ పరిధిలో జి.కొత్తపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగిన ఎమ్మెల్యే ప్రభుత్వం వల్ల కలిగిన లబ్ది మేరకు జరిగిందో వివరించారు. ప్రతి గడపలోనూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సొంత కుటుంబ సభ్యుడు వచ్చాడనే ఆనందంతో ఎమ్మెల్యేను ఇంట్లోకి పిలిచి కూర్చోబెట్టి మర్యాదలు చేశారు. అక్కా బాగున్నారా.. మిమ్మల్ని కలిసి రావాలంటూ జగనన్న చెప్పారని ఎమ్మెల్యే తెలపగా మహిళలు ఆనందంతో మురిసిపోయారు. ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ది పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. అలాగే స్థానిక సమస్యలను తెలుసుకుంటూ వెంటనే పరిస్కారానికి చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే పకడ్బంధీగా చేయండి - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



**అనంతపురం, నవంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో**
జిల్లాలో ఇంటింటి సర్వే పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆరోగ్య, విద్య, సూచీలు పక్కాగా నమోదు చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలలో రక్త హీనత, పాఠశాల- కాలేజీ విద్యార్థుల డ్రాపౌట్ రేట్ల వివరాలు వాస్తవ పరిస్థితికి అద్దం పట్టేలా ఉండాలన్నారు. సర్వేలో నమోదు చేసే అంశాలపై వాలెంటీర్లకు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి స్పందన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు మధ్యాహ్నం వేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. అందుకు తగ్గట్టే సాయంత్రం బయోమెట్రిక్ హాజరు శాతం గణనీయంగా తక్కువగా ఉంటోందన్నారు. మున్సిపల్ అధికారులు, ఎంపిడిఓలు, స్పెషల్ ఆఫీసర్లు సాయంత్రం వేళల్లో విరివిగా తనిఖీలు చేసి సచివాలయంలో అందుబాటులో లేనికార్యదర్శిలపై చర్యలు తీసుకోవాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం పనులు వంద శాతం గ్రౌండింగ్ చేయాలన్నారు. ఇప్పటికే గ్రౌండింగ్ చేసిన పనులకు త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామ సచిఆవలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, ఆన్‌సెట్‌సీఈఓ కేశవనాయుడు, సిపిఓ ప్రేమ్‌చంద్, వ్యవసాయ శాఖ జెడి కేశవనాయుడు, పంచాయితీ రాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఎంఈవో-హెచ్‌ఎంలపై వేధింపులు...!

**- ఇదీ ఇన్‌చార్జ్ డీఈవో తీరు - వేధింపులు తాళలేక ఉన్నతాధికారులకు బాధితుల ఫిర్యాదు**



ఇన్‌చార్జ్ డీఈవోపై ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా సిఎంవో ఓబుళపతి రాసిచ్చిన ఫిర్యాదు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త**
ఓ ఉన్నతాధికారిణి ఎస్సీ, ఎస్టీ ఎంఈవోలు, హెచ్‌ఎంలను వేధింపులకు గురి చేస్తుందని ఆరోపణలు వస్తున్నారు. సెలవులు మంజూరు చేయకుండా, అనవసరంగా షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, సాటి ఉద్యోగులు ముందు అవమానకరంగా మాట్లాడుతూ వేధింపులకు గురి చేస్తుంది. ఆ వేధింపులు తాళలేక బాధితులు ఆ ఉన్నతాధికారిణిపై రాష్ట్ర విద్యాశాఖ-సమగ్రశిక్ష ఉన్నతాధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో సిఎంఓగా పనిచేస్తున్న హెచ్‌ఎం ఓబుళపతి ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్షకు అలాట్ అయ్యారు. ఆయన ఒకనెలనుంచి అక్కడేవిధులు నిర్వహిస్తున్నారు. ఆయన్ను ధర్మవరం డీవైఈవో, ఇన్‌చార్జ్ డీఈవో గత కొన్ని రోజులుగా వేధింపులకు గురి చేస్తుంది. మనబడి నాడు-నేడు పనుల్లోనూ, జగనన్న విద్యాకానుకలో జిల్లా వెనుక పడిందని ఆతనికి సోమవారం షోకాజ్‌నోటీసు జారీ చేసింది. అంతే కాకుండా గత వారంలో విజయవాడలోని ఎస్పీడీ ఆఫీస్‌లో జరిగిన ఓ మీటింగ్‌కి సిఎంవో కూడా రావాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. కానీ ఆ ఇన్‌ఛార్జ్ డీఈవో మాత్రం... నీవు మీటింగ్‌కు రావొద్దని చెప్పినట్లు తెలిసింది. ఇదే విష యాన్ని అతను ఆర్జేడీ-అనంతపురం ఇన్‌చార్జ్ డీఈవో, ఉమ్మడి జిల్లా సమగ్రశిక్ష ఏపిసికి చెప్పగా...మీరు ఖచ్చితంగా రావాలని ఇన్‌ఛార్జ్ డీఈవో, ఏపిసి చెప్పడంతో అతను ఆమీటింగ్‌కి హాజరైయ్యారు. అంతే కాకుండా అతను తన జాబ్‌చార్ట్ ప్రకారంగా ఓ రోజు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమానికి హాజరు కాగా.... నీకు ఇక్కడేమి పనిలేదని, ఆఫీసుకు వెళ్ళమని అతన్ని అక్కడి నుంచి వెనక్కి పంపడం జరిగింది. అలాగే జిల్లా స్థాయిలో జరిగే వెబెక్స్-టెలీ కాన్ఫరెన్స్ నిర్వహణలో జేవీకేకు సంబంధించి సూచనలు ఇవ్వడానికి అతనికి ఏమాత్రం అవకా శం కూడా కల్పించడం ఇవ్వడంలేదని తెలిసింది. కనీసం ఏదైనా సమాచారం ఇవ్వడానికి అతను ఇన్‌చార్జ్ డీఈవోకు ఫోన్ చేస్తే లిఫ్ట్ కూడా చేయ డం లేదని తెలిసింది. ఆఖరికి నేరుగా కలిసి మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తే అతన్ని అందరూ ఉద్యోగులు ముందే కించపరుస్తూ, అవమానక రంగా మాట్లాడుతుందని తెలిసింది. ఆ సిఎంవో అనంతపురం జిల్లాలో కూడా పనిచేయాలని ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్ష ఏపిసి ఉత్తర్వులు జారీ చేయగా...ఆ ఇన్‌చార్జ్ డీఈవో మాత్రం తన వద్దకు వచ్చి రిలీవ్ అయి వెళ్ళాలని చెప్పడంతో అతను అనంతపురం జిల్లాలో కేటాయించిన విధులకు పూర్తి స్థాయిలో హాజరు కాలేకపోయారని సమాచారం. అంతే కాకుండా ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అతనిపై రాష్ట్ర విద్యాశాఖ-సమగ్రశిక్ష ఉన్నతాధికారులకు అనవసరంగా ఫిర్యాదుచేయడం జరిగింది. ఆఖరికి అతన్ని మాతృశాఖకు సరెండర్ చేయడానికి కలెక్టర్‌కు ఫైల్‌ను పంపించడం గమనార్హం. అదే విధంగా కనగానపల్లి ఎంఈవోగా పనిచేస్తున్న అరుణమ్మ చైల్డ్‌కేర్ లీవ్ కోసం ఇన్‌ఛార్జ్ డీఈవోకు దరఖాస్తు చేసుకున్నప్పటీ ఆమెకు లీవ్ మంజూరు చేయకుండా, పైగా షోకాజ్ నోటీసు జారీ చేసి వేధింపులకు గురిచేసినట్లు తెలిసింది. అంతే కాకుండా మరొక మహిళా ఎంఈవో కంటి ఆపరేషన్ చేయించుకోవడానికి సెలవు కోసం ఇన్‌చార్జ్ డీఈవోకు దరఖాస్తు చేసుకోగా దానిని ఏమాత్రం పరిశీలన కూడా చేయకుండా తిరస్కరించినట్లు తెలిసింది. అంతే కాకుండా పలువురు మహిళా ఎంఈవోలు ఆరోగ్యం బాగాలేదని సెలవులు కోసం ఇన్‌చార్జ్ డీఈవోకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎవ్వరికి సెలవులు మంజూరు చేయకపోగా.... పైగా వారి పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు పలువురు ఎస్సీ, ఎస్టీ ఎంఈవోలు, హెచ్‌ఎంలు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా ఆ అధికారిణి వెంట అనధికారికంగా సిసిగా కొనసాగుతున్న ఓ సీనియర్ అసిస్టెంట్ కూడా గెజిటెడ్ ఆఫీసర్లు అయిన ఎంఈవో, హెచ్‌ఎంల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ అవమానకరంగా మాట్లాడుతున్నట్లు పలువురు ఎస్సీ, ఎస్టీ ఎంఈవోలు, హెచ్‌ఎంలు ఆరోపిస్తున్నారు. అలాగే విధుల సమయం ముగిసిన తర్వాత డీఈవో ఆఫీసుకు రావాలని ఇన్‌చార్జ్ డీఈవో ఎంఈవోలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఏదైనా సమస్య మీద ఎంఈవోలు, హెచ్‌ఎంలు ఇన్‌చార్జ్ డీఈవోను కలవడానికి తన ఆఫీసు వద్దకు వస్తే కావాలనే పొద్దుపేయే వరకు కలవడానికి అవకాశం ఇవ్వకుండా వేధిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేసి వేధింపులకు గురి చేస్తున్న ఇన్‌చార్జ్ డీఈవోపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ఎస్సీ, ఎస్టీ ఎంఈవోలు, హెచ్‌ఎంలు కోరుతున్నారు. అయితే ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే. ఈ విషయంపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి ఆ ఇన్‌చార్జ్ డీఈవోకు ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు.

## స్పందన అర్జీలకు నిర్దేశిత గడువులోగా

# నాణ్యమైన పరిష్కారం చూపండి

**-శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్**

**శ్రీసత్యసాయి జిల్లా నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రభుత్వ ప్రజల సమస్యలను తక్షనం పరిష్కరించేందుకు ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం జాప్యం చేయకుండా నిర్దేశిత గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆదేశించారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజల నుండి 103 అర్జీలను కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఇన్‌చార్జ్ డిఆర్‌ఓ బాగ్యరేఖ వివిధ శాఖల అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా హౌస్‌హోల్డ్ సర్వే చేపడుతుండగా జిల్లాలో

మిగతా 3 లో


అర్జీదారుల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బంసత్ కుమార్ దృశ్యం

# రెచ్చగొట్టి లబ్ది పొందాలనే చంద్రబాబు కుటిల యత్నాలు

**- చంద్రబాబు ఎన్నికుట్రలు పన్నినా.. అధికారం గత చరిత్రే.. !**
**- ప్రజా మద్దతు సిఎం జగన్‌దే.. - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**


సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురంసిటీ, నవంబర్ 21ప్రభాతవార్త**
ప్రజలను రెచ్చగొట్టి లబ్దిపొందాలన్నదే కుటిల యత్నాలకు చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నాడని ఎన్నికుట్రలు చేసినా చంద్రబాబుకు అధికారం అన్నది గత చరిత్రే తప్పా భవిష్యత్తు లేదని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నగరంలోని 20, 30 డివిజన్ల పరిధిలో సోమవారం స్థానిక కార్పొరేటర్లు లావణ్య, నరసింహులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. 20వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపి తలారి రంగయ్య హాజరు కాగా ఎంపితో కలిసి ఎమ్మెల్యే అనంత ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను ఆరా తీశారు. అదే విధంగా 30వ డివిజన్ పరిధిలో సాయంత్రం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడపగడపకుమన ప్రభుత్వం కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మూడేళ్లపాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను గడప వద్దకే చేరువ చేస్తున్నారన్నారు. పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందన్నారు. నేడు ఏ గడప వద్దకు వెళ్లినా సంక్షేమ పథకాలు మాకు అందాయని, ఆనందంగా చెబుతున్నారని, కేవలం స్థానికంగా ఉన్న చిన్న చిన్న సమస్యలను మాత్రమే మా దృష్టికి తీసుకొస్తున్నారన్నారు. ప్రజలు తీసుకొస్తున్న సమస్యల పరిష్కారానికై ముఖ్యమంత్రి మిగతా 3 లో

02ATP27_02ATP27.qxd 21-11-2022 PM 09:57 Page 1



## బాధితులకు ఇంటి పట్టాలు మంజూరు


ఎంఎల్‌సికి సమస్య వివరిస్తున్న బాధితులు

హిందూపురం, నవంబర్ 21 ప్రభాత వార్త : మున్సిపాలిటీ పరిధిలోని మోతుక పల్లిలో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి ఏర్పాటులో ఇళ్లు కోల్పోయిన దాదాపు 15 కుటుంబాల వారు సోమవారం ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్‌ను కలిసి తమ సమస్య విన్నవించారు. దీనిపై ఎంఎల్‌సి స్పందించి బాధితులందరి కి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇళ్ళ నిర్ మ్స్తామని హామి ఇచ్చారు. దీంతో బాధితులు ఎంఎల్‌సి ఇక్బాల్, వార్డు కౌన్సిలర్ మారుతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులకు మెమొంటోలు అందిస్తున్న దృశ్యం

వరిగి, నవంబర్ 21 ప్రభాతవార్త : మమకారాలకు పెన్నిది మాతృమూర్తి అనే అంశంపై శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన వారికి సోమవారం బహుమతులు అందచేశారు. ఇందులో లక్ష్మీవసంత్, అన్వేష్, లక్ష్మీనరసింహారెడ్డిలు అత్యంత ప్రతిభ కనబరిచారు.

## అయ్యప్పమాలదారులకు అల్పాహారం ఏర్పాటు


బిక్ష చేస్తున్న అయ్యప్పభక్తులు

హిందూపురం టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త : పట్టణం లోని పాండునగర్‌లో వెలసిన శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం నుండి అయ్యప్పమాలదార భక్తులకు అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాలదారులకు రాత్రిపూట అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది డిసెంబర్ 31వరకు అల్పాహార కార్యక్రమం కొనసాగుతుందని దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## శ్రీరామలింగేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు



చిలమత్తూరు, నవంబర్ 21 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం నాల్గవ సోమవారం పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, రుద్రాభిషేకం, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహిం చారు.అనంతరంస్వామివారిని వివిధరకాల పుష్పా లతో ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్య లో భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## పలు గ్రామాల్లో కార్డెన్‌సెర్చ్


ఇంటిలో సోదాలు నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, నవంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని కల్లుకుంట, బందేపల్లి, బండ్లపల్లి, రాయ లచెరువు, కానుగమాకులపల్లి గ్రామాల్లో ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా అక్రమంగా మద్యం , గుట్కా విక్రయించే వారి ఇళ్లను తనిఖీ చేశారు. అనంతర ం గ్రామసభ నిర్వ హించి గొడవల జోలికి వెళ్లకూడదని, మద్యానికి బానిస కావద్దని, గుట్కా, మద్యం అమ్మేవారి సమాచారంఇవ్వాలని ఆయనగ్రామస్తులకు తెలియచేశారు.

## కారు ఢీ కొని మహిళకు గాయాలు

చిలమత్తూరు, నవంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని తుమ్మలకుంట క్రాస్ వద్ద సోమవారం కారు ఢీ కొన్న సంఘటనలో లక్ష్మినారాయణమ్మ అనే మహిళకు గాయాలయ్యాయి. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. బెంగుళూరు వైపు నుండి లేపాక్షి వెళుతున్న కారు తుమ్మలకుంట క్రాస్ వద్దకు రాగానే వడ్డే చెన్నంపల్లికి చెందిన లక్ష్మినారాయణమ్మను ప్రమాదవశాత్తు ఢీ కొంది. దీంతో ఆమెకు గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ముగిసిన కార్తీకమాసోత్సవాలు



లేపాక్షి, నవంబర్ 21 ప్రభాతవార్త : మండల కేంద్రం లేపాక్షి పాతూరులో వెలసిన శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవ పూజలు సోమవారం ఘనంగా ముగిశాయి. కార్తీక సోమవారం పురస్కరించుకుని రామలింగేశ్వరస్వామికి ఉదయం సుప్రభాతసేవ నిర్వహించారు. అనంతరం అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో వందలాది మంది మహిళలు ఉపవాసదీక్షతో పాల్గొని పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## మొక్కజొన్న పంటకోత ప్రయోగం


పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని కొండూ రు, లేపాక్షి గ్రామాల్లో మొక్కజొన్న పంటలో పంటకోత ప్రయో గాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ జిఎం అల్తాఫ్‌అలీఖాన్, ఎఒ శ్రీలత పర్యవేక్షణలో లేపాక్షి గ్రామంలో వర్షదారం కింద శ్రీరామ్‌రెడ్డి అనే రైతు పొలంలో 5 ఇంటు 5 నిష్పత్తిలో నిర్వహించగా 2.350 గ్రాముల దిగుబడి వచ్చిందన్నారు. అదేవిధంగా కొండూరు గ్రామంలో నీటి పరుదాల కింద రైతు ఆదిరెడ్డి పొలంలో 5 ఇంటు 5 నిష్పత్తిలో నిర్వహించగా 8.500 గ్రాములు, బాలచంద్రారెడ్డి పొలంలో 9.475 గ్రాముల దిగుబడి వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, ఎఎస్ఒ వల్లినాథ్, ఎఇఒ పుష్పలత, విఆర్ఒలు రమేష్, శేషాచలం, విఎఎ రఘు, విఎస్ఎ తిరుమలేష్, సురేష్, విహెచ్ఎ సుమియాబాను, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రబీ విత్తన వేరుశనగ పంపిణీ చేసిన ఎంపిపి


విత్తన వేరుశనగ పంపిణీ చేస్తున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం నవంబర్ 21 ప్రభాత వార్త, : రబీలో వేరుశనగ సాగుచేసేందుకు అవసర మైన విత్తన వేరుశనగను సోమవారం అర్‌బీకేలో ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి రైతులకు అందించారు. రైతులకు సబ్సిడీతో 30 కేజీల బస్తా రూ 1545 రైతులకు అందించారు.రైతులకు అన్నివిదాల అండగా వున్న ప్రభుత్వం వైసీపి ప్రభుత్వం అని ఎంపిపి అన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి,మాజి ఎంపిటిసి కెంచప్ప.పిల్లలపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశులు,డీలర్ తిమ్మారెడ్డి,అగ్రికల్చర్ అసిస్టెంట్‌నాగేంద్ర తదితరులు పాల్గోన్నారు

## స్పందన కార్యక్రమంకు అధికారులు డుమ్మా

బ్రహ్మసముద్రం నవంబర్ 21 ప్రభాతవార్త, : మండలంలో ప్రతి సోమ వారం జరుగు స్పందనకు అధికారులు డుమ్మా కోడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతు న్న కార్యక్రమం స్పందన కార్యక్రమంలో ప్రజలు రైతులు తమతమ సమస్య లు విన్నవించుకొంటే సమస్యలు పరిష్కారమవుతాయన్న కార్యక్రమంకు అధికారులు డుమ్మాకొడుతున్నారు.కొందరు అధికారులు స్పందనతోపాటు వారానికి ఒక్కసారి వచ్చి విధులు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నా యి ఇంత జరుగుతున్నా ప్రజా ప్రతినిధుకాని జిల్లా అధికారులుకాని చర్యలు తీసుకోవట్లేదన్న విమర్శలు ప్రజలనుండి వినిపిస్తున్నాయి

## చివరి సోమవారం శివాలయాల్లో దీపోత్సవాలకు పోటెత్తిన భక్తులు


కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

కళ్యాణదుర్గం, నవంబర్ 21 ప్రభాతవార్త : కార్తీక మాసంలో చివరి కార్తీక సోమవారం రోజున పట్టణంలోని అన్ని శివాలయాల్లో నూ దైవదర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఓం నమఃశివాయ నామస్మరణతో మారుమ్రోగాయి. ఈ సంద ర్భంగా స్థానిక శ్రీ అక్కమ్మ దేవాలయంలో ప్రత్యేకంగా అఖండ దీపోత్సవం, ప్రత్యేక కార్తీక మాసం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాలాధారణ చేసి దీక్షాపరులైన భక్తులకు పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. అన్నదానం కోసం పారిశ్రామికవేత్త బెస్తరపల్లి కృష్ణమూర్తి తనవంతుగా రూ.20వేలను ఆర్థిక సహాయంగా అందించారు. సాయంత్రం చివరి సోమవారం రోజున శ్రీ అక్కమ్మ దేవాలయ ప్రాంగణంలో దీపారాధన కోసం మహిళాభక్తులు విశేషంగా పాల్గొన్నారు.అంతేకాకుండా పట్టణంలోని శివాలయాల్లోనూ, భవానీ శంకరాలయంలోనూ, శ్రీ వాసవీ కన్యకాపర మేశ్వరీ దేవాలయంలోనూ, శ్రీ సద్గురు అన్వరానందబాబా ఆశ్రమం,శ్రీ చౌడేశ్వరీ దేవి దేవాలయంలోనూ, శ్రీ షిర్డిసాయి మందిరంలోనూ మహిళలు పాల్గొని కార్తీక దీపాలను పెట్టి భక్తితో పూజలు నిర్వహించారు.

## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

- ఎపి రైతు సంఘం, సిపిఎం నాయకులు


వినతిపత్రం అందజేస్తున్న ఎపి రైతు సంఘం, సిపిఎం నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త : పట్టణంలో ఎపి రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వ ర్యంలో అకాల వర్షాలతో పంట నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని రైతుల కు పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దారు నాగరాజుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.హెచ్.రాయుడు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్‌ప్రసాద్ మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలు రావడం వల్ల పొలాల్లోనే మొలకెత్తి కుళ్లిపోయి పంట తీవ్రంగా నష్టం జరిగింది. అప్పులు చేసి పంట పెట్టుబడి పెడితే పెట్టుబడి కూడా తిరిగి రాకపోవడంతో రైతులు అప్పులలో కూరుకుపోయారన్నారు. ప్రధానంగా వేరుశనగ, వరి, పత్తి, మొక్కజొన్న, మిరప, పొద్దు తిరుగుడు, పండ్ల తోటలు పంటలు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. కావున ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ క్రాప్, ఈకెవైసి చేసిన రైతులందరికీ రషీదు ఇవ్వాలని,రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు, పురుగు మందులు, కాయగూరల విత్తనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ, మండల కార్యదర్శి అరవింద్, సిపిఎం నాయకులు రామాంజి, రఘు, రైతు సంఘం నాయకులు వెంకటేషులు, శివప్ప, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై 25న పార్లమెంట్ మార్చి

- ఆంధ్రప్రదేశ్‌కుప్రత్యేక హోదా ఇవ్వాలి, విభజన చట్టంలో హామీలు అమలు చేయాలి

- దేశంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో పత్రికా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు మొహ్మద్ పట్టణ సహాయ కార్యదర్శి క్రాంతి మాట్లాడుతూ.. కేంద్రంలో గత 8 సంవత్సరాలుగా పాలన కొనసాగిస్తున్నటువంటి బిజెపి నరేంద్రమోదీ ప్రభుత్వం పూర్తిగా విద్యా రంగాన్ని నాశనం చేయడానికి, విద్యాకాసాయి కరణ, విద్యా ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలోభాగంగానే ఆగమేఘాల మీద నూతన జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఇపి-2020)ని తీసుకుని వచ్చి చిన్న వయస్సులో ఉన్నటువంటి విద్యార్థులకు తమమెదడులోకి మతోన్మాద భావాలను ఎక్కించడానికి ఈ దేశంలో మత ఘర్షణలను పెంచిపోషించడానికి ముందుగానే విద్యార్థులను తయారు చేసుకోవడానికి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో చిలక పంచాంగం, జ్యోతిష్యం, పురాణాలు, పురోహితవం, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలను అర్పించిన వారి చరిత్రను ఎత్తివేసి, దేశ స్వాతంత్ర్య ఉద్యమ ద్రోహులు చరిత్రలకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశాలలో చేర్చడానికి కుట్ర పన్నుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నితీష్, సాయిభరత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన సత్రం నిర్మాణానికి విరాళం

లేపాక్షి, నవంబర్ 21 ప్రభాతవార్త :

పర్యాటక కేంద్రమైన లేపాక్షిలో దుర్గ పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయం సమీపంలో నిర్మిస్తున్న అన్నదాన భవనం నిర్మాణానికి కొండూరు గ్రామానికి చెందిన సిద్దలింగప్ప, డాక్టర్ రాధ దంపతులు 20 వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందచేశారు. అదేవిధంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగి లక్ష్మినారాయణ 10 వేలరూపాయలను కమిటీ సభ్యుఉ రామాంజినేయులు, రాంప్రసాద్, ఆనంద్‌రెడ్డి, సుబ్బు, వెచ్చం రవి, తదితర కమిటీ సభ్యులకు అందచేశారు.

## నేడు పర్యాటక శాఖ మంత్రి రోజా పుట్టపర్తికి రాక

శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:



రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి రోజ నేడు పుట్టపర్తికి రానున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఆమె మంగళవారం ఉదయం 11:15 గంటలకు హైదరాబాద్ విమానాశ్రయం నుండి బయలుదేరి మధ్యాహ్నం 1:00 గంటకు బెంగుళూరు విమానాశ్రయం చేరుకొని అక్కడి నుండి రహదారి మార్గం గుండా సాయంత్రం 04:30 గంటలకు పుట్టపర్తి చేరుకోనున్నట్లు తెలియజేవారు. ప్రశాంతి నిలయంలోని శాంతి భవన్ అతిథి గృహంలో విశ్రాంతి తీసుకొని రాత్రి 07:30 గంటలకు హిల్‌వ్యూ స్టేడియంలో జరిగే లేజర్‌షో కార్యక్రమంలో మంత్రి పాల్గొంట్లు తెలియజేశారు. అనంతరం రాత్రి 09:00 గంటలకు బయలుదేరి అనంతపురం రైల్వే స్టేషన్ నుండి హైదరాబాద్‌కు వెళ్ళనున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం చేస్తున్న జికె.కృష్ణమూర్తి

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త : పట్టణం లోని శ్రీ అక్కమ్మ అమ్మవారి దేవాలయం లో కార్తిక మాసం చివరి సోమవారం సందర్భం గా అయ్యప్ప, ఆంజినే యమాలధారణ స్వాము ల అఖండజ్యోతి కార్యక్ర మంలో భాగంగా వచ్చిన భక్తాదులకు అన్నదానం చేసేందుకు బెస్తరపల్లి జీకె కృష్ణమూర్తి 20వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ నగదును జికె యువ సేనా నాయకులు విరేష్‌యాదవ్, దాసరి తిమ్మప్ప, కిషోర్, పవన్‌కుమార్, షాసులతో కలిసి అయ్యప్ప మాలధారణ స్వాములకు అందజేశారు.

## ప్రపంచానికే బాంధ్యవ్యాలు నేర్పిన మహోన్నతమైన వ్యక్తి వాల్మీకి మహర్షి

- వాల్మీకి ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు డిఎస్ మూర్తి


వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వాల్మీకి సోదరులు

శెట్టూరు, నవంబర్ 21 ప్రభాతవార్త : ప్రపంచానికే బంధా లు, అనుబంధాలను నేర్పిన వ్యక్తి వాల్మీకి మహర్షి అని వాల్మీకి ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు డిఎస్ మూర్తి పేర్కొన్నారు. శెట్టూరు మండలం లోని మాలేపల్లి గ్రామంలో వాల్మీకి జయంతి కార్యక్రమం గ్రామం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా వాల్మీకి ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు డీఎస్ మూర్తి, శెట్టూరు మండల అధ్యక్షులు దదొడ్ల తిప్పేస్వామి, ఐదుకల్లు భాస్కర్, కొత్తూరు ఈరన్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకులు విద్యాభివృద్ధి చెందాలన్నారు. విద్య నేర్పితే అన్ని రంగాలలో అభివృద్ధి చెందవచ్చు అన్నారు. వాల్మీకులు సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో యూత్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పొలాల్లో నీళ్లు.. రైతులకు ఇబ్బందులు


తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న హనుమంతరాయుడు

బెలుగుప్ప, నవంబర్ 21 ప్రభాతవార్త : మండల పరిధిలో ఆవులన్న గ్రామ రైతులు సర్వే నెంబర్ 184 (5ఎకరాల 10 సెంట్లు) ఈ భూమికి సంబంధించిన నలు గురు అన్నదమ్ములు నాలుగు సంవత్స రాల నుంచి పంటలు వేసినప్పుడు ఈ సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వేసిన మొక్కజొన్న పంటలు ఇటీవల కురిని వర్షాలకు పొలాల్లో నీరు పూర్తిగా నిల్వ ఉండిపోయాయి. వాటిని బయటికి పంపలేక ఈ నలుగురు అన్నదమ్ములు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామ సర్పంచు రామ్మోహన్ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఇందకు ముందు కూడా అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని, ఆ గ్రామ రైతులు కూడా వాపోతున్నారు. దీనిపైన చర్యలు తీసుకోకుంటే బెలుగుప్ప కళ్యాణదుర్గం రోడ్డుపై నిరాహార దీక్ష చేపడుతామని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం బిసి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని సిరివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంతోష్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు రవిశంకర్, పిఇటి సంతప్‌కుమార్‌లు సోమవారం తెలిపారు. జిల్లా స్థాయి లెవెల్‌లో జరిగిన అండర్-17 వాలీబాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు విద్యార్థి సంతోష్‌ను అభినందించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు ధనశ్రీ, వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు డిడిఓ అధికారాలు ఇవ్వడం పట్ల హర్షం

పుట్టపర్తిరూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త : ఎన్నో సంవత్సరాల నుండి మున్సిపల్ ఉపాధ్యాయుల చిరకాల కోరిక అయిన మున్సిపల్ ప్రధానోపా ధ్యాయులకు ప్రభుత్వం డిడిఓ అధికారాలు ఇవ్వడం పట్ల వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, పి.వి.రమణారెడ్డిలు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ ప్రకటనతో ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతి అని రుజువు చేసుకున్నారని, ఇందుకు సహకరించి న రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపుసురేష్, విద్యాశాఖ మంత్రి బోత్స సత్యనారాయణ, ఎన్నికలలో హామీ ఇచ్చి నెరవేర్చిన శాసన మండలి సభ్యురాలు కల్పలతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు సోమవా రం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయం నందు ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పి రెడ్డి, కల్పలతలను కలసి పెండింగ్ డిఎ, పిఎఫ్‌లోన్‌లు మంజూరు చేయ డం, బదిలీలు వెంటనే నిర్వహించాలని, కెజిబివి, సిఆర్‌పిలకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని ఇతర ఉపాధ్యాయ సమస్యలపై ప్రాతినిథ్యం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్‌కుమార్ రెడ్డి, అనంతపురంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద రెడ్డి నాయకులు జంషీద్, ఇంద్రప్రసాద్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ ముంజూరుతో రైతుకు నష్టం


కలెక్టరేట్‌కు తరలిన రైతులు

డి.హిరేహాళ్ నవంబరు 21 ప్రభాతవార్త : ఇసుక రీచ్ మంజూరంతో అన్నదాతకు తీరని లోటు, నష్టం వాటిల్లి తుందని డి.హిరే హాళ్, బొమ్మన హాళ్ మండలాల రైతులు జిల్లా కలెక్టర్‌కు వినత పత్రం ఇచ్చారు. సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా డి.హిరేహాళ్ మండలం కాకల తిమ్మలాపురం, బొమ్మనహాళ్ మండలం కొలగానహళ్ళి, లింగదాళ్ తదితర గ్రామాల పలువు రు రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుని ఇసుక రీచ్ మంజూరు చేయరాదంటూ విన్నవించారు. గత వారం మైన్స్ అండ్ జియాలజికల్ ఇతర అధికారుల బృందం ఆయా గ్రామాల మధ్య వెళ్తున్న వేదావతి నదీ తీరం గుండ రైతులు 825 బోరు బావులు తవ్వించినట్లు బాదిత అన్నదాతలు వారు పేర్కొన్నారు. రీచ్ ఏర్పాటుతో బోరుబావుల్లో భూగర్భ జలాలు ఇంకి సాగునీరు, తాగు నీటికి కష్టాలు తలెత్తుతాయని రైతులు వినతి పత్రంలో వివరించినట్లు తిమ్మలాపురం రైతులు బొజ్జయ్య తదితరులు తెలిపారు. ఇప్పటికే పలువురు అక్రమ ఇసుక దందాలు నడిపై వ్యక్తులు రాత్రి పగులు తేడా లేకుండా ఇసుక అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుని జోబులు నింపుకుంటున్నారని వారు చెప్పారు. ఉన్నతాధికారులు వెంటనే అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్టు వేసి ఇసుక రీచ్ మంజూరు ఆపివేయాలని కలెక్టర్‌ను కోరినట్లు రైతుల తెలిపారు.

## పంటనష్ట పరిహారంకు డిమాండ్


తహశిల్దారుకు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ నవంబరు 21 ప్రభాతవార్త : అధిక వర్షాలతో ఖరీఫ్ పంటలు పూర్తిగా నష్ట పోయిన అన్నదాతలకు పంటనష్టం పరిహారం మంజూరు చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లి కార్జున తహశిల్దారుకు వినతి పత్రం ఇచ్చారు. సోమవారం డి.హిరేహాళ్ మండల తహశిల్దారు సుబ్రమణ్యంప్రసాద్‌ను కలుసుకుని ముఖ్య ఖరీఫ వాణిజ్య పంటలు వేరుసెనగ, మిరప, ముంగారు పత్తి, పొద్దుతిరుగుడు, ఆముదం లాంటి పంటలు తుడుచు పెట్టుకు పోయాయని ఆయన తహశిల్దారు వివరించారు. వివిధ రకాల పండ్ల తోటలు పూర్తిగా పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 25లు పంటనష్ట పరిహారం మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ కేవైసీ ఈ క్రాప్ బుక్కింగ్ చేయించుకున్న రైతులకు ప్రభుత్వం వెంటనే రసీదులు ఇవ్వాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## అంజనీ పుత్రుడు దివ్యదర్శనం


తులసీ అలంకారంలో ఆంజనేయస్వామి దర్శనం

డి.హిరేహాళ్ నవంబరు 21 ప్రభాతవార్త : కార్తీక సోమవారం సందర్భగా మురడి ఆంజనేయస్వామి తులసీ అలంకారంతో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. జిల్లాలో ప్రశిద్ధి చెందిన ఆంజనేయస్వామి దేవాల యాల్లో డి.హిరేహాళ్ మండలం మురడిలో కొలువు దీరిన ఆంజనేయస్వామిని భక్తులకు భక్తి శ్రద్దలతో పూజలు చేస్తారు. ఈ నేపథ్యంలో కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో అర్చకులు వేకువ జామునే స్వామివారిని లక్ష తులసి దళం ఆకులతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం సుప్రభాతసేవతో ప్రతేక పూజలు ప్రారంభించి స్వామివారికి కుంకుమార్చన, పలురకాల అభిషేకాలు లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్నాటక, ఆంధ్ర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు.

## కలెక్టరేట్ వద్ద స్వచ్ఛభారత్ కార్మికుల వినూత్న నిరసన


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, కార్మికులు దృశ్యం

పుట్టపర్తిటౌన్, నవంబర్ 21, ప్రభాతవార్త : నెలల కొద్ది, యేళ్ళ కొద్ది జీతాలు ఇవ్వకుంటే ఏం తిని బ్రతకమంటారు? ఎలా పని చేయమంటారని స్వచ్ఛభారత్ పారిశుద్ధ్య కార్మికులు ప్రశ్నిస్తున్నారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ప్లేట్లలో గడ్డి, ఆకులు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలియజేశారు. పెండింగ్ జీతాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని, డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇఎస్ వెంకటేష్ జిల్లా స్వచ్ఛభారత్ పంచాయతీ ఫెడరేషన్ కార్యదర్శి రమేష్‌లు మాట్లాడుతూ, గత మూడు నెలల క్రింద కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే వారంలోపు సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని, అది నేటికి అమలు కాలేదన్నారు. మూడు నెలల నుండి మూడేళ్ళ వరకు పలు పంచాయతీలలోని కార్మికులు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, గట్టిగా జీతాలు అడిగితే ఇష్టం ఉంటే పని చేయండం లేకుంటే మానేయండని అధికారులు, సర్పంచ్‌లు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగి జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇఎస్ఐ అమలు చేయాలని, డిఆమండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌కు, డిపిఓ విజయ్‌కుమార్‌లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్, డిపిఓలు స్పందిస్తూ తొందరలోనే జీతాలు చెల్లిస్తామని, రాజకీయ ఒత్తిడితో ఎవరినీ తొలగించే ప్రసక్తే లేదని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి స్వచ్ఛభారత్, పంచాయతీల కార్మికులు, సిఐటియు నాయకులు గౌస్‌లాజం, గంగాధర్, ఆది, అక్కులప్ప, గోవిందు, నాగరాజు, ఈశ్వరమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన అధికారులు

కణేకల్లు, నవంబర్ 21 ప్రభాతవార్త

సొల్లాపురం, హనకనహాల్ గ్రామాలలో పప్పుశనగ పంట పొలాల్లో రాయదుర్గం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్ స్థానిక వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్‌తో కలిసి పర్యటించారు. పప్పుశనగ పంట 15 నుంచి 25 రోజులు గల పైరు ప్రస్తుతం ఆశాజనకంగా ఉంది. స్వల్పంగా పచ్చ పురుగు ఆశించినట్లు గుర్తించడం జరిగింది. దీని నివారణ కొరకు వేపనూనె 5ఎంఎల్/లీటర్ నీటికి, క్లోరిపైరిఫాస్ 50 ఇసి అనే మందు 2.5ఎంఎల్/లీటర్‌నీటికి కలిపి కొద్దిగ సర్ఫ్ పొడి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా మొదలు కుళ్లు తెగులు గుర్తించినట్లు అయితే సాప్ మందు 2గ్రా/లీటర్ నీటికి ట్రైకోడెర్మా విరిడి 8గ్రా/లీటర్‌నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం వర్ష సూచన ఉన్నందున ఎటువంటి సస్యరక్షణ చర్యలు (స్ప్రేయింగ్) చేపట్టరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు భాస్కర్‌రెడ్డి, ఆర్‌బికె సిబ్బంది, రైతులు, వాలెంటీర్లు పాల్గొన్నారు. చివరగా ఎడిఎ మాట్లాడుతూ.. ఆర్‌బికె సిబ్బంది అందరూ కూడా రైతులకు అందుబాటులో ఉండి వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలియజేశారు.

04ATP21_04ATP21.qxd 21-11-2022 PM 11:50 Page 1



# రైతుల సంక్షేమాన్ని గాలికొదిలిన ప్రభుత్వం

## దిగుబడులు తగ్గిపోయి నష్టాలకు గురైన రైతులు - రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి


పత్తి పంటను పరిశీలిస్తున్న మర్రెడ్డి, పెరుమాళ్ళ.


విలేఖరులతోమాట్లాడుతున్న మర్రెడ్డి మర్రెడ్డి, పెరుమాళ్ళ

పామిడి, నవంబర్ 21 ప్రభాతవార్త
దనార్జనే ద్యేయంగా వ్యవహరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని గాలికొదిలిందని రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. తులసి, నూజివీడు, అకీరా ఇతరత్ర ఏడు కంపెనీల నాసిరకమైన పత్తి విత్తనాల కారణంగా పంట దిగుబడి తగ్గిపోయి పొలాలను సోమవారం తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి కలిసి రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్ర బాబునాయుడు నేతృత్వంలోని అప్పటి టిడిపి ప్రభుత్వం రైతాంగం అబివృద్దికి అనేక పథకాలను రూపొందించి వారి సంక్షేమానికి పాటుపడిందని తెలిపారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమమే మా లక్ష్యమని ప్రగల్భాలు పలు కుతున్నదే తప్ప పంటల్లో దిగుబడులు తగ్గిపోయి నష్టాలకు గురవుతున్న రైతులను ఆదుకోవటంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు దేశానికి రైతే రాజు అంటూ పిలువబడుతున్న రైతు నేడు పాలకులు అవలంభిస్తున్న నిర్లక్షవిధానాలతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడాల్సిన దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొందన్నారు. సాగు చేసిన పంట చేతికందక ప్రభుత్వ రాయి తీలు, భీమా, సబ్సీ డి పరికరాలు సకాలంలో అందకపోవటంతో రైతులు అప్పుల ఊబిలో కూరు కుపోతు న్నారని ఆదుకోవాల్సిన ప్రభుత్వం మాత్రం రైతుల సంక్షేమానికి పాటుపడు తున్నామని కేవలం ప్రచారమాద్యమాల్లో ప్రకటిస్తున్నారే కానీ ఆచరణలో చూపడం లేదని విమర్శించారు. ఒక్క చాన్స్ అంటూ అధికారాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి తన స్వప్రయోజనాలను కాపాడుకోవటానికి పరిమితమై రాష్ట్రాన్ని అభివృద్ధి చేకపోగా అటు రైతులు ఇటు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న పెట్రోల్, డీజల్, వంటగ్యాస్ నిత్యవసరసరుకుల ధరలను నియంత్రించలేని జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావటం మా ఖర్మ అని అన్నివర్గాల ప్రజలు అభిప్రా యపడుతున్నారని తెలియజేస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతన్నలకు నష్టపరి హారం చెల్లించి ఆదుకుంటూ రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి పాటుపడాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. భవిష్యత్తు టిడిపిదేనని ప్రజలంతా చంద్ర బాబునాయుడు పక్షాన ఉన్నారని ఆయన మరోసారి ముఖ్యమంత్రి కావటం తథ్యం అన్నారు. తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు శివసాం భిరెడ్డి, అధకార ప్రతినిధి రాంగోపాల్‌రెడ్డి, హరిబాబు, మారుతీ వరప్రసాద్‌రెడ్డి, సంజీవరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దైవ కార్యానికి పేద, ధనిక తారతమ్యం లేదు - మాజీ మంత్రి రఘువీరారెడ్డి


విశేష పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

అమరాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త
దైవ కార్యం చేయడానికి ధనిక, పేద అనే తారతమ్యాలు అడ్డుకాదని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తమ్మిడేపల్లి గొల్లహట్టి నందు శ్రీ శివ చిత్రలింటేశ్వరస్వామి ఎత్తెప్పస్వామి ఆలయంలో నిర్వహించిన కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని దేవతామూర్తులకు విశేష పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా మాజి మంత్రి రఘువీరెడ్డి తోపాటు రాష్ట్ర వాల్మీకి సంఘం కార్యదర్శి అనిల్‌కుమార్, నరసింహామూర్తి, సర్పంచ్ గిరిజమ్మ, సదానందగౌడ్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ దైవ కార్యాలు నిర్వహించడానికి గొల్లహట్టిలోని ప్రతి ఒక్కరై కలిసి కట్టుగా కృషి చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా మీ పిల్లలను బాగా చదివించి మంచి విద్యాబుద్దులతోపాటు భక్తి మార్గంలో నడిపించాలని తల్లిదండ్రులకు సూచించారు. విచ్చేసిన ప్రముఖులకు శ్రీ కృష్ణ కమిటి ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈకార్యక్ర మం నందు శివలింగప్ప, చిక్కన్న, చిత్తన్న, ఈరన్న, కృష్ణమూర్తి, దేవరాజ్, మల్లేష్, చిత్ర శేఖర్, నాగరాజు, హేవ ంంత్, చంద్ర, గోవిందప్ప, శివ న్న, గోవిందరాజులు తదితరు లు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించండి

## - ఫోటోల అప్‌లోడ్‌పై మరొకమారు శిక్షణ ఇవ్వండి - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి


సమస్యలను వింటున్న కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 21 ప్రభాతవార్త
స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో 360 అర్జీలను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు అర్జీలనుస్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డిఓ మధుసూధన్, అస్సెట్ సీఈఓ కేశవనాయుడు, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్జీలను చివరి నిమిషం వరకు పెండింగ్‌లో ఉంచుకోవడం సరికాదన్నారు. ఈ విషయంలో సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డిఓలు ప్రత్యేక శ్రద్ద వహించి అర్జీలను నాణ్యతగా పరిష్కరించేలా చూడాలన్నారు. 24 గంటలలోపు ఎనిమిది పిటీషన్లు, 24 గంటల నుంచి 48 గంటలలోపు పరిష్కరించవలసిన 13 పిటీషన్లను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.

# ప్రజా సమస్యలు.. సంక్షేమ పథకాలు తెలుసుకోవడమే మా ఉద్దేశ్యం - ఎమ్మెల్యే


గాయపడిన వ్యక్తిని పరామరిస్తున్న ఎమ్మెల్యే

రొద్దం, నవంబర్ 18 ప్రభాతవార్త)
రాష్ట్రంలో ముఖ్యమంత్రిజగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల్లో భాగంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్‌నారాయణ తెలిపారు. రొద్దం మండల పరిధిలోని నల్లూరు గ్రామంలో సోమవారం గడపగడప కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ హాజరై య్యారు. ఈ సందర్బంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం కుటుంబాలకు అంది స్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సంబంధించి బుక్ లెట్‌ను ఎమ్మెల్యే అందజేశారు. రా ష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను మూడు సంవత్సరాల లోపు పూర్తి చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని తెలియజేశారు. గ్రామంలో స్థానికంగా ఉన్న ప్రజల సమ స్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సంబంధిత సచివాలయ అధికారులను ఆదేశించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఎమ్మెల్యే పరా మర్శించి ధైర్యం ఉండూ ప్రభుత్వం మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# స్పందన పిటిషన్లకు ప్రాపర్ పరిష్కారం చూపండి - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, నవంబర్ 21 ప్రభాతవార్త
జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజలు 97 పిటీషన్లు అందజేశారు. ప్రతి పిటీషనర్‌తో జిల్లా ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను లోతుగా విన్నారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, చిన్నచిన్న వివాదాలు, తదితర సమస్యలను విన్నవించారు. చట్టపరిధిలో సమస్యలకు తక్షణమే పరిష్కారంచూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశించారు. దేవాచారిటబుల్ ట్రస్టు సహకారంతో స్పందన పిటీషనర్లకు ఉచితభోజన సౌకర్యంకల్పించా రు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎస్పీ పక్కీరప్ప →



# ప్రతి ఇంటికి పథకాలను అందిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుంది

## గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి


పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, నవంబర్ 21 ప్రభాతవార్త
రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డికే దక్కుతుందని గుంతకల్లు వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 8వ వార్డులో సోమవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమానికి హాజరైన గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను ప్రజలకు అందించి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజ లంతా సుభిక్షంగా ఉన్నారని తెలియజేశారు. ఎన్నికల హామీల్లో బాగంగా నవరత్నాలను 100 శాతం అమలు చేసి న జగన్మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, మైనార్టీసెల్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బిబిఎస్ ఆసిఫ్, జిల్లా కబడ్డీ అసోషియేషన్ అద్యక్షులు మంజూ నాథ్‌రెడ్డి, నాయకులు జోజోడే కుమార్, జానకింామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఆర్.సి .వెంకట్రామిరెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, పి.కొండాపురం సునీల్‌రెడ్డి, మునగల రంగనాయకులు, బొల్లు వెంకట్రామిరెడ్డి, తవిశెల కృష్ణారెడ్డి, నక్కా ఓబులేసు, రామచంద్ర, చుక్కలూరు రామచంద్రారెడ్డి, రఘువీర్‌రావు, వేణుగో పాల్, రెక్కల చంద్రశేఖర్‌రెడ్డి, తుల్లా, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆశీర్వాదం కావాలి తల్లి ..!

## మేలు చేసిన ముఖ్యమంత్రి ఏవరో చెప్పండి - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి


గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, నవంబర్ 21 ప్రభాతవార్త) గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశారు. ఏ ప్రభుత్వంలోనైనా మూడేళ్లలో ఒక్కో కుటుంబానికి లక్ష, రెండు, మూడు లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో పడ్డాయా ? పేదల గుండె చప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వివిధ పథకాల ద్వారా నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయి. మూడేళ్లలో 1.80 వేల కోట్ల రూపాయలు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. మరో రెండేళ్లలో 1.20 వేల కోట్లను జమ చేయనున్నారు. ఇంతటి మేలు చేసిన ముఖ్యమంత్రిని గతంలోఎప్పుడైనా చేశారా తల్లి. అలాంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కి మీ ఆశీర్వాదం కావాలి తల్లి అంటూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాప్తాడు మండలం గాండ్లపర్తి సచివాలయ పరిధిలో జి. కొత్తపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే ప్రభుత్వం వల్ల కల్గిన లబ్ది ఏ మేరకు జరిగిందో వివరించారు. ప్రతి గడపలోనూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సొంత కుటుంబ సభ్యుడు వచ్చాడానే ఆనం దంతో ఎమ్మెల్యేను ఇం ట్లోకి పిలిచి కూర్చోబెట్టి మర్యాదలు చేశారు. అక్కా.. బాగున్నారా ? మిమ్మల్నిల కలిసి రావాలంటూ జగనన్న చెప్పారని ఎమ్మెల్యే తెలుపగా మహిళలు ఆనందంతో మురిసి పోయారు. ఆయా కుటు ంబాలకు జరిగిన లబ్ది పత్రా లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపి లు, జెడ్పిటి సిలు, వైస్ ఎంపిపిలు ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రంగంలో రాష్ట్రం విప్లవాత్మక మార్పులు


ఉత్తమ సేవలు అందించిన వైద్యులను అభినందిస్తున్న కలెక్టర్, జెసి

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), నవంబర్ 21, ప్రభాతవార్త
దేశంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు అమలు చేస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు "ఫ్యామిలీ డాక్టర్ విధానం" సోమవారానికి మాసం రోజులు పూర్తీ చేసుకున్న సందర్బంగా ఇందులో అత్యంత ప్రతిభ కనబరచిన జిల్లాలోని 5గురు వైద్యులను కలెక్టర్ అభినందించి ఆత్మీయ సత్కారం చేశారు. ఇందులో తలుపుల ఆరోగ్య కేంద్రం నుండే ఇద్దరు వైద్యులు ఎంపిక కావడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక ప్రజలకు రవాణ ఖర్చులు లేకుండా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్యం అందుకోగలుగుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రం గా నికి అత్యధిక ప్రాధాన్యత కల్పి స్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటి ముగింటకే వైద్యం రావడంతో నిరుపేద రోగుల్లో ఆత్మవి శ్వాసం కలుగుతోందన్నారు. ఈ వైద్యుల స్ఫూర్తితో ఇతర వైద్యులు కూడా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని కొనసాగించి సత్ఫలితాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.ఎస్. చేతన్, ఇన్‌చార్జ్ డిఆర్ఓ భాగ్యరేఖ, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్. వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.తిప్పేంద్ర నాయక్, ఎపిఎన్‌జిఓ సంఘం జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, కదిరి తాలూక ఎన్‌జిఓ అధ్యక్షులు వేణుగోపాల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో పురోగమన దిశగా ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతోంది

## - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


లబ్ధిదారులకు బాలామృతం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, నవంబర్ 21, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాల, మహిళా సాధికారతతో పురోగమనం దిశగా దూసుకుపోతోందని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. గడప గడపక మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం సున్నంపల్లి పంచాయితీ మహమ్మదాబాద్ క్రాసింగ్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా మహిళలు, గ్రామస్తులు, ఆయనకు మంగళహరతులు, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో సమస్యలను తెలుసుకుని అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు. ఇంటి నివేశస్థలాలకు సంబంధించిన రెవెన్యూ వారి పట్టాలు కావాలని లబ్ధిదారులు ఎమ్మెల్యేను కోరగా అవసరం ఉన్నవారికి తక్షణమే పొజిషన్ సర్టిఫికెట్‌లు మంజూరు చేయాలని విఆర్ఓను ఆదేశించారు. సిమెంటు కాంక్రీట్ రోడ్లు వేయించాలని కోరగా సంబంధిత ఇంజనీర్‌తో మాట్లాడి వాటికి ఎస్టిమేట్‌లు సిద్ధం చేయాలని తెలిపారు. ఇంటి నివేశస్థ లాలు కావాలని కోరగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి నప్పటి నుండి నేటి వరకూ 98 శాతం పైచిలుకు హమీలను నెరవేర్చారన్నారు. తాను ఇచ్చిన హమీలు కాకుండా ప్రజా సంక్షేమాన్ని కోరి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజలను అభివృద్ధి పథం వైపు తీసుకుపోతున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథ కాలు మరింత చేరువ చేసి ప్రజా అభిమానాన్ని చూరగొన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలన్న లక్ష్యంతో వారికి అన్ని చోట్ల అగ్రస్థానం కల్పించాడన్నారు. ప్రజా సంక్షేమం కోరే తమ ప్రభుత్వంపై ప్రజలు చూపిస్తున్న ఆదరణ, అభి మానంతో తమకు మరింత బాధ్యత పెరిగిందని అందువల్ల మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంవైపు తీసుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పర్వీన్‌భాను, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ పోలప్ప, కన్వీనర్ క్రిష్ణారెడ్డి, సర్పంచ్ గోవిందు, ఎంపిటిసి గంగులప్ప, వైసిపి నాయకులు జౌళిబాబా, లక్ష్మిరెడ్డి, డీలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా హెచ్‌ఎల్‌సి అధికారుల పర్యటన

## - అసహనం వ్యక్తం చేస్తున్న రైతులు - రైతులకు న్యాయం చేయండి

బొమ్మనహాల్, నవంబర్ 21 ప్రభాతవార్త
మండల పరిధిలోని దర్గాహొన్నూరు, గోవింద వాడ గ్రామాలలో హెచ్ఎల్‌సి సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై సోమవారం హెచ్‌ఎల్‌సి ఇఇ వెంకటరామిరెడ్డి విచారణ చేపట్టినట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వ అధికా రులు వారు చేయాల్సిన పనిపట్ల అశ్రద్ద, అవినీతి మెండుగా ఉందని జిల్లా అధికారులకు ఆయకట్టు రైతులు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై విచారణ చేయాల్సిన అధికారులు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను వెంట బెట్టుకుని విచారణ చేపడితే సమాచారం ఎలా వస్తుందని రైతులు ప్రశ్నించారు. గ్రామాలలో రెగ్యులేషన్ భూములు హెచ్‌ఎల్‌సి నాన్‌రెగ్యులేషన్ భూములు రెండు రకాలు కలవు. ఇందులో నాన్ రెగ్యులేషన్ భూములకు విలువ లను బట్టి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందడం లేదని, మార్పు లు చేర్పులు చేస్తామని హెచ్‌ఎల్‌సి అధికారులు రైతుల నుంచి భారీగా ముడుపులు ముట్టాయని ఫిర్యాదులు వారిపై ఉన్నాయని వాటిపై విచారణ చేపట్టాల్సిన అధికారులు తుంగలో తొక్కి రైతులు ఇచ్చిన ఫిర్యాదులు సరైన కావని అనడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒప్పందం ఉద్యోగం నిర్వహిస్తున్న అధికారిపై ఆ స్థాయిలో ఆరోపణలు వస్తున్నాయంటే ఎలా ఉంటుందో కళ్లకు కట్టినట్లు సాక్షాలు చూపుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై కంచె చేను మేస్తే కావలి ఎవరన్నట్లుగా తప్పు చేసిన అధికారిని శిక్షించకుండా ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందని రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రైతు రాజ్యం అన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా రైతులకు అధికారులు ఇలా బాధపెట్టడం సరైంది కాదని అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై భారం పడుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎల్‌సి డిఇ గోపాల్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత గలిగిన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ పథకాలు అందించడమే మన ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి


పథకాలు అందుతున్నాయా లేదా అని అడుతున్న ఎమ్మెల్యే

తలుపుల, నవంబర్ 21 ప్రభాతవార్తః
అర్హత కలిగిన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ ఫథకాలు అందించడమే లక్ష్యంగా మన మున ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుదవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా తలుపుల మండలం ఓబుళరెడ్డి పల్లి గ్రామంలో సర్పంచ్ సుమియా ఆద్వర్యంలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డికి మహిళలు పూలమా లలు,మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఎమ్మె ల్యే ప్రతి ఇంటి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా,అని అడిగి తెలుసుకుంటూ ప్రజలు పొందుతున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందచేసి ప్రజలకు నిజమైన, అభివృద్ది,సంక్షేమాన్ని చూస్తున్నారని,అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు.మన ముఖ్యమంత్రి తన సుదీర్ఘమైన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 95శాతం హామీలను నేరవేర్చాన్నారు.తాము చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విదంగా లబ్ది చేకూరుతున్నాయో తెలుసుకునేందుకే గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంకా ఏమైనా సమస్యలుంటే అక్కడి క్కడే పరి ష్కరించేందుకు చర్యలు చేపట్టా రన్నారు.కొం తమంది ప్రజలు కొన్ని సమ స్యలు ఎమ్మెల్యే దష్టికి తీసుకె ళ్ళగా వెంటనే అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రఫీనా యక్,, సర్ప ంచులు శ్రీరామి రెడ్డి,షేక్షావలి, మాజీ సర్పంచులు పురుషోత్తం రెడ్డి.సూర్య నారాయ ణరెడ్డి,ఫయాజ్ అహమ్మద్,మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, టీచర్ టోపి రమణ, దివాన్ వలి,ప్రభు,గోపాల్‌రెడ్డి మౌళా, వివేకానందరెడ్డి క్రిష్ణారెడ్డి,లోక నాథరెడ్డి,కాలేజి కమిటి చైర్మన్ ఆంజి తదితర నాయకులు ,కార్యకర్తలు వివిదశాఖల అదికారులు పాల్గొన్నారు.

# జనచైతన్యనగర్ లో మౌలిక వసతులు హౌసింగ్ బిల్లులు ఇవ్వాలని

## - స్పందనలో వినతి పత్రం అందజేసిన బండారు శ్రావణిశ్రీ


స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేస్తున్న బండారుశ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, నవంబర్ 21 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని జనచైతన్య కాలని యందు మురికి కాలువలు ఏర్పాటుచేయాలని అర్హులైన లబ్దిదారులకు హౌసింగ్ బిల్లులు మంజూరు చేయాలని అనంతపురం జిల్లాకలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ గాయిత్రి కి శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణిశ్రీ వినతి పత్రం అందజే శారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతు 2017-18 సంవత్సరంలో మంజూరైన ఎనీఆర్ గృహనిర్మాణం పథకం లబ్దిదారులకు 1,50,000 రూపాయలు పూర్తిగా చెల్లించాలని అదికారులను డిమాండుచేశారు. అదేవిదంగా అహుడా పరిదిలో 2018-19లో ప్రదానమంత్రి అవాస్ యోజన ఎన్టీఆర్ పథకం కింద మంజూరైన లబ్దిదారులకు అర్హులైనప్పటికి బిల్లులు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారు.జనచైతన్యకాలనిలో చర్చిదగ్గర మురికి కాలువలను మరమత్తుచేసి మురుగు నీరు నిల్వలేకుండచూడాలన్నారు.మురుగు నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్దిచెంది దోమకాటకు గురైయి విషజ్వరాలు ఇతర వ్యాధులకు ప్రజలు బలైయిపోతున్నారు.డ్రైనేజులు సక్రమంగ లేక పోవడంతో వర్షకాలం వర్షపు నీరు అంత ఇండ్ల ముందరే నిలుస్తాన్నాయి కాలనిలో డ్రైనేజులు ఏర్పాటు చేయాలన్నారు. కాలనిలో విద్యుత్ సమస్యకూడ ఉంది కరెంటు స్తంబానికి స్తంబానికి మద్య దూరం అదికంగా ఉండడంతో కరెంటు తీగలు వేలాడుతున్నాయి ఇండ్లకు ఆనుకొని ఉన్నాయి. గతంలో విద్యుత్ ప్రమాదానికి 14 సంవత్స రాల బాలుడు కూడ మరణించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టిడిపి నాయకులు దండు వారిపల్లి ఆది,జొన్నరామయ్య, ఓబుల పతి, బాబాఫకృద్దీన్,కదిరెప్ప,పెద్దప్ప, టోపి వలి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఇళ్లను కూల్చిన వైసిపి నాయకులను తక్షణమే అరెస్ట్ చేయాలి

## - జీవిమాను కూడలిలలో టిడిపి శ్రేణుల భారీ రాస్తారోకో - వైసిపి కబ్జాకోరుల నుండి నిరుపేదల ఆస్థులకు రక్షణ కల్పించండి - నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్


రాస్తారాకోలో పాల్గొన్న కందికుంట

కదిరి, నవంబర్ 21, ప్రభాతవార్త : కదిరి మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో వైసిపి నాయకులు రాతికిరాత్రే జేసిబితో నిరుపేదలు కట్టుకున్న ఇళ్లు, రేకుల షెడ్డును ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ జీవిమాను కూడలిలో సోమవారం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ 767-బి2 సర్వేనంబర్‌లో గల స్థలాలను ఒ ప్రముఖ నాయకుని వద్ద నిరుపేదలు కొనుగోలు చేసి ఇళ్లను నిర్మించుకోవడం జరిగిందన్నారు. అయితే వైసిపి పార్టీకి చెందిన ఒ కౌన్సిలర్ భర్త, కమ్యూనిస్టు నేతగా చెప్పుకునే మరో నాయకుడు తమ అనుచరగణంతో వచ్చి జేసిబి యంత్రాలతో భవనాలను కూల్చి వేసి విధ్వసం చేస్తుంటే అధికార పార్టీ నాయకులు ప్రేక్షక పాత్ర వహించడం ఎంత వరకూ సమంజసమని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు భూ కబ్జాలకు విచ్చల విడిగా పాల్పడుతూ నిరుపేదల ఉసురుపో సుకుంటున్నారని కందికుంట ఆగ్రహం వ్యక్తం చేశాడు. పేద ముస్లిం మైనార్టీల అస్థులను ఇలా ధ్వంసం చేస్తే వారికి ఎవరు నష్టపరిహారం చెల్లిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కృషి చేసిన వైఎస్ఆర్ - దీపాంతులతో వైఎస్ఆర్‌కు నివాళులు


వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న మహిళా నేతలు

అనంతపురం సిటీ, నవంబర్ 21 ప్రభాతవార్త
దివంగత మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మహిళా సంక్షేమానికి చేసిన కృషి మహిళా లోకం మరువదని వైసీపీ మహిళా నేతలు కొనియాడారు. కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని సోమవారం జడ్పి ప్రాంగణంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద మహిళానేతలు దీపాలను వెలిగించి, నివాళులు అర్పించారు. ఈసందర్బంగా మహిళా నేతలు మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, అభివృద్ది చెందాలని మహానేత వైఎస్ఆర్ కలలు కన్నారన్నారు. ఆయన చేసిన సే వలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహం వద్ద దీపాలతో ఘన నివాళులు అర్పించి ఆయనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మహిళా నేతలు శ్రీదేవి, కృష్ణ వేణి, శోభారాణి, రాధయాదవ్, భారతి, అనిత, నాగలక్ష్మి, గౌరి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.